# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్   సంపుటి : 2   సంచిక : 183   గురువారం   8 - 08 - 2024   పేజీలు : 08   వెల : 5



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో


పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# వినేశ్‌పై అనర్హత వేటు..

## స్పందించిన ప్రధాని మోదీ

వినేశ్.. నువ్వు చాంపియన్లకే చాంపియన్. నీవు భారత్‌కే గర్వకారణం. అలాగే ప్రతీ భారతీయకుడికి నీవు స్ఫూర్తిదాయం. ఈ రోజు నీకు తగిలిన ఎదురు దెబ్బ తనను బాగా బాధిస్తుంది. దీనిని వ్యక్తం చేసేందుకు తన వద్ద మాటలు సైతం లేవు. ఈ బాధ నుంచి తిరిగి బయటకు రాగలవని ఆశిస్తున్నాను. సవాళ్లను ఎదిరించడం నీకు తెలుసు.






న్యూఢిల్లీ, (ఆగష్టు 7) : ఒలింపిక్స్‌లో ఫైనల్ చేరిన రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడడంపై ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. వినేశ్.. నువ్వు చాంపియన్లకే చాంపియన్. నీవు భారత్‌కే గర్వకారణం. అలాగే ప్రతీ భారతీయకుడికి నీవు స్ఫూర్తిదాయం. ఈ రోజు నీకు తగిలిన ఎదురు దెబ్బ తనను బాగా బాధిస్తుంది. దీనిని వ్యక్తం చేసేందుకు తన వద్ద మాటలు సైతం లేవు. ఈ బాధ నుంచి తిరిగి బయటకు రాగలవని ఆశిస్తున్నాను. సవాళ్లను ఎదిరించడం నీకు తెలుసు. ఆ క్రమంలో నీకు అండగా మేముంటా మన్నారు. 50 కేజీల విభాగంలో వినేశ్ ఫొగట్ నిర్ణీత బరువు పెరిగారు. ఉండాల్సిన బరువు కంటే 100 గ్రాములు పెరగడంతో వినేశ్‌పై అనర్హత

మిగతా 2 లో

- మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తు న్నం ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మిగతా 2లో...

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా






## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

ఢిల్లీ,(ఆగష్టు7):ఏపీ మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ప్రారంభించాలని సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్ట్

మిగతా 2 లో


## ఢిల్లీ ఎల్జీకి సీఎం కేజ్రీవాల్ లేఖ



న్యూఢిల్లీ, (ఆగష్టు 7) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15 వేడుకల్లో జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మంత్రి అతిషికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి కె సక్సెనాను సీఎం అరవింద్ కేజ్రీవాల్ కోరారు. అందుకోసం ఢిల్లీ ఎల్జీ వికె సక్సెనాకు బుధవారం ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రతి ఏడాది ఆగస్ట్ 15వ తేదీన ఛత్రసాల్ స్టేడియం వేదికగా కేజ్రీవాల్ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంది. అయితే ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ఈ ఏడాది మార్చిలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. నాటి నుంచి ఆయన తీహాడ్ జైలుల్లోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ.. తాను ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాని సుప్రీంకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఎన్నికల ప్రచారం పూర్తికాగానే సీఎం కేజ్రీవాల్ మళ్లీ జైల్లోకి వెళ్లిపోయారు. నాటి నుంచి ఆయన తీహాడ్ జైల్లోనే ఉన్నారు. మరోవైపు ఇదే కేసులో ఇటీవల స్థానిక కోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసింది. దాంతో ఆయన విడులవుతారని అంతా భావించారు. కానీ ఇదే కేసులో ఆయన్ని సీబీఐ సైతం అరెస్ట్ చేసింది. దీంతో

మిగతా 2లో...

## రైతుల ఆత్మహత్యలు బాధాకరం



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్టకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాకు చెందిన రైతు ఏలేటి వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన వెంకట్‌రెడ్డి మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించడం ప్రజాపాలనపై రైతులు కోల్పోతున్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. ఇటీవలే ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలంలో జరిగిన రైతు ఆత్మహత్య ఘటన మరువక ముందే మరో రైతు

2 లో

# భద్రాచలంలో రెండ్రోజులుగా భారీ వర్షం

- నీట మునిగిన రామాలయ ప్రాంతం
- అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ ముచ్చట్లు : ఇరిగేషన్ అధికారులపై మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాలయం అన్నదాన సత్రం వద్ద వరద నీరు నిలవడంపై మండిపడ్డారు. మంత్రి ఆదేశాలను గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి ఇరిగేషన్ అధికారులు విడుదల చేశారు. ఈ క్రమంలో ఉదయం నుంచి నీటిలో మునిగి వున్న రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగనట్లైంది. కాగా.. గోదావరి నీటిమట్టం 33 అడుగులు ఉండటంతో లాక్‌లను అధికారులు ఎత్తివేశారు. మళ్లీ గోదావరి ప్రవాహం 36 అడుగులకు చేరితేనే లాకులను మూసివేయనున్నారు.

కాగా.. భద్రాచలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తోంది. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో రామాలయం పరిసర ప్రాంతాల్లో వరద నీరు పోటెత్తింది. పట్టణంలోని వర్షపు నీరు డ్రైయినేజ్ నీరు మోటార్లతో ఎత్తిపోయక పోవడంతో వరద నీరు నిలిచిపోయింది. దేవస్థానం ఆలయం అన్నదాన సత్రంలోకి చేరిన వరద నీరు చేరింది. దీంతో

2లో




## సర్వే రాళ్లపై జగన్ బొమ్మ తీయడానికి ఏపీ క్యాబినెట్ ఆమోదం

అమరావతి, (ఆగష్టు 7) : ఆంధ్రప్రదేశ్‌లో భూముల సర్వే రాళ్లపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బొమ్మ, పేరు తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలు సైతం వెనక్కి తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి

మిగతా 2లో...

## సీఎం రేవంత్, సోదరులపై విరుచుకుపడ్డ బాల్క సుమన్



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ తన సోదరులను తెలంగాణ మీదకు వదిలేశారని.. అతని సోదరులకు ఏ పదవులు లేకున్నా రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సాక్షాత్తూ అసెంబ్లీ కమిటీ హాల్‌లో రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఏ

మిగతా 2లో...



## పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం... కానీ తలవంచం..!!

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : బీఆర్ఎస్ పార్టీ పొత్తు, విలీనంపై గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలోఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

# సంపాదకీయం

## ఎగిసిన బంగ్లా అలలకు ఎవరు కారణం?

'నేను పెను తుఫానును, నేను విధ్వంసాన్ని.. నాకే దయాలేదు, అన్నిటినీ ముక్కలు ముక్కలు చేస్తాను. నాకే నిబంధనలూ లేవు, చట్టాలూ లేవు, దారిలో ఉన్నవాటినన్నిటినీ ధ్వంసంచేస్తాను. నేను శివుడిని, తలపై చంద్రుడిని, నుదుటిపై సూర్యుడిని ధరించిన పినాకపాణిని. నేను ప్రళయాగ్రహాన్ని, అల్లకల్లోల సముద్ర ఘోషను. నేను సూర్యోదయపు నూతన యవ్వనాన్ని...'బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే బంగ్లాదేశ్ జాతీయ కవి నజ్రుల్ ఇస్లాం కొన్ని దశాబ్దాల క్రితం రచించిన 'విద్రోహి' కవిత గుర్తుకు వస్తున్నది. ఎన్నో ఏళ్లుగా అసహనంగా ఉన్న సముద్రం ఆగ్రహంతో పెల్లుబుకినట్లు, నిశ్శబ్దంగా ఉన్న అగ్నిపర్వతం పెటిల్లున పేలినట్లు, ఉన్నట్లుండి ఆకాశం కుప్పకూలినట్లు బంగ్లాదేశ్‌లో జనాగ్రహం రోడ్లపై ప్రవహించింది. కనిపించిన వాటిని ధ్వంసం చేసింది. చట్టసభల్లోకి, ప్రధాని రాజప్రాసాదంలోకి ప్రవేశించి విశృంఖల కృత్యాలకు పాల్పడింది. బంగ్లా అంతటా ఆ దేశ వ్యవస్థాపకుడు ముజిబుర్ రహ్మాన్ విగ్రహాలను కూల్చివేశారు. ఎంతో కాలంగా ఊపిరిబిగపట్టుకుని ఎన్నో దుర్మార్గాలను సహిస్తూ వస్తున్న ప్రజానీకానికి తమ కసి తీర్చుకునేందుకు దేశం దేశమే 'రేజ్ రూమ్' (ఆగ్రహాన్ని వ్యక్తం చేసే గది)గా మారింది. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం ఒక నిప్పుకణిక మాత్రమే. కాని బంగ్లాదేశ్ రగులుకునేందుకు ఎప్పటి నుంచో సిద్ధంగా ఉన్నది. బంగ్లాదేశ్ పాలకులు కానీ, ఆ పాలకులకు స్నేహంగా ఉన్న భారతదేశ నేతలు కానీ జరగబోయే ఉత్పాతాన్ని గ్రహించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనందువల్లే ప్రస్తుతం ఈ పరిస్థితి తలెత్తింది. ఈ ప్రజాగ్రహం కేవలం కొన్ని మతతత్వ శక్తులు, అమెరికా, చైనా, పాకిస్థాన్ అనుకూల ప్రేరేపిత శక్తుల వల్ల వ్యక్తమైంది కాదు. ఆఖరుకు అక్కడి ప్రతిపక్షాలతో కూడా నిమిత్తం లేకుండా జనం వీధుల్లోకి ప్రవేశించారు. బంగ్లాదేశ్‌లో దుర్మార్గాలకు అంతు లేనప్పుడు, అణిచివేత తార స్థాయికి చేరుకున్నప్పుడు అన్ని శక్తులూ ఏకమై చేసిన తిరుగుబాటు ఇది. ఆరు నెలల క్రితమే బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం నాలుగోసారి అధికారంలోకి వచ్చింది. కాని ప్రజాగ్రహానికి ఎన్నికల ఫలితాలతో నిమిత్తం ఉండదని, బూటకపు ప్రజాస్వామ్యాన్ని నాయకులు గౌరవించినా ప్రజలు సహించలేనప్పుడు నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తారని ఈ పరిణామాలు నిరూపించాయి. తిరుగుబాట్లు అనేక రకాలుగా జరుగుతాయి. అవి హింసాకాండ, ఆగ్రహ జ్వాలలకే దారితీయాల్సిన అవసరం లేదు. శ్రీలంక, నేపాల్, వెనిజులా తదితర దేశాలతో పాటు భారతదేశంలో కూడా అనేకసార్లు ప్రజా ఉద్యమాలకు కావల్సిన రసాయనాలు తయారయ్యాయి. కాని వాటి ఉపశమనానికి కూడా పరిస్థితులు దోహదం చేశాయి. కొన్నిసార్లు ప్రజాస్వామికంగా ప్రజల తీర్పులే వారి ఆగ్రహాన్ని ఉపశమింపచేస్తాయి. ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీ ప్రభుత్వం పట్ల ఏర్పడిన ప్రజావ్యతిరేకత ఆమె ఓటమితో సమసిపోయింది. యూపీఏ పదేళ్లపాలనపై, కాంగ్రెస్ రాజకీయాలపై ఆగ్రహాన్ని ప్రజలు బీజేపీని ఎన్నుకోవడం ద్వారా తీర్చుకున్నారు. మళ్లీ ఇటీవల అదే బీజేపీ ప్రభుత్వానికి మెజారిటీ తగ్గించి ప్రజలు పాలకులు తప్పులు సవరించుకునేందుకు, ప్రతిపక్షాలు సంఘటితమయ్యేందుకు అవకాశాన్ని కల్పించారు. దేశంలో ప్రాంతీయ, ఉప ప్రాంతీయ పార్టీలు అనేక సందర్భాల్లో ప్రజాగ్రహాలను తమకు అనుకూలంగా తిప్పుకున్నాయి. బంగ్లాదేశ్‌లో జరిగినట్లు మన ప్రతిపక్షాలు కూడా నిరాశా నిస్పృహలకు గురై ఎన్నికలను బహిష్కరించకుండా సంయమనం పాటించడం కూడా ఒక రకంగా మంచిదైంది. కాని బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా అవామీ లీగ్ సర్కార్ ప్రజల ఆగ్రహం రోజురోజుకూ పెరిగేందుకే కాని చల్లారేందుకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. బూటకపు ఎన్నికలను నిర్వహించి, నకిలీ ప్రత్యర్థులపై విజయం సాధించి అధికారాన్ని శాశ్వతం చేసుకునే ప్రయత్నం చేసింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత బేగం జియాను అవినీతి ఆరోపణలపై జైలు పాలు చేసింది. ఆమె కుమారుడు, రాజకీయ వారసుడు లండన్‌కు ప్రవాసానికి వెళ్లాల్సి వచ్చింది. రాజకీయ ప్రత్యర్థులందర్నీ అణిచివేసింది. న్యాయ వ్యవస్థ ప్రజలను రక్షించే బదులు భక్షించే వ్యవస్థగా మారి జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలు, పౌర సమాజ సంస్థల గొంతు నొక్కేందుకు ఉపయోగపడింది. అక్కడ ప్రభుత్వం నియమించిన న్యాయమూర్తులే కాని, మన దేశంలో మాదిరి కొలీజియం వ్యవస్థ లేదు. 2018లో రూపొందించిన డిజిటల్ సెక్యూరిటీ చట్టం ఆధారంగా ఎవరు ఏ మాత్రం విమర్శలకు పాల్పడినా అణిచివేతకు గురి చేయడం సామాన్యమైంది. మీడియా భయంతో స్వయం సెన్సార్‌షిప్ చేసుకోవాల్సిన ఆగత్యం ఏర్పడింది. పత్రికా స్వేచ్ఛ విషయంలో 180 దేశాల్లో బంగ్లాదేశ్ 163వ స్థానంలో ఉన్నదని 'రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్' సంస్థ తెలిపింది. పెద్ద ఎత్తున నిరుద్యోగం, ద్రవ్యోల్బణంతో ఆ దేశం సతమతమవుతోంది. బంగ్లాదేశ్‌తో సత్సంబంధాలు పెంచుకోవడం భారత్‌కు వ్యూహాత్మకంగా అవసరమే. ఈశాన్య భారత రాష్ట్రాలకు అక్కడి నుంచి దగ్గరి దారి ఉన్నది. దక్షిణాసియా– పది ఆసియాన్ దేశాల అనుసంధానానికి బంగ్లాదేశ్ కీలకం. ఏడు దేశాల సభ్యత్వంతో కూడిన బిమ్స్‌టెక్‌లో మన ప్రాంతీయ ఆకాంక్షలకు బంగ్లాదేశ్ కేంద్ర బిందువు. పాకిస్థాన్, చైనాలతో ఉన్న శత్రుత్వం రీత్యా బంగ్లాతో స్నేహం అవసరమని మన ప్రభుత్వం భావించింది. చమురు ఉత్పత్తుల సరఫరా, సైనిక సహాయం ద్వారా హసీనా ప్రభుత్వానికి అండగా నిలిచింది. కాని ఈ స్నేహ సంబంధాలు మితిమీరిపోవడంతో భారత్ లేకుండా హసీనా ప్రభుత్వం మనుగడ లేదనే అభిప్రాయానికి దారి తీసింది. 'హసీనా వెనుక భారతదేశం అండగా లేకపోతే ఆమె నెప్పుడో గద్దె దించేవారం' అని ఖలీదా జియా ఒక సందర్భంలో అన్నారు.

## భద్రాచలంలో రెండ్రోజులుగా భారీ వర్షం

అన్నదానం సత్రాన్ని మూసివేశారు. భక్తులకు పాకెట్‌ల ద్వారా అన్నదానానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. గోదావరి నది కరకట్ట స్లూయిజ్‌ల నుండి వర్షపు నీటిని పంప్ చెయ్యకపోవడంతో రామాలయ ప్రాంతం నీట మునిగింది. విషయం తెలిసిన మంత్రి తుమ్మల.. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గోదావరి నది కరకట్ట స్లూయిజ్ లాక్‌లను ఎత్తి పట్టణం లోని వర్షపు నీటిని గోదావరిలోకి విడుదల చేయడంతో రామాలయ ప్రాంతం వాసులకు ఉపశమనం కలిగింది. మరోవైపు.. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా మందిరంలో ఈశాన్య మండపానికి బీటలు వారాయి. భారీ వర్షాల కారణంగా ఈశాన్యం మండపం కూలడానికి సిద్ధంగా ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండప అడుగుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. కింద భాగం పెచ్చులు ఊడి కింద పడటంతో తృటిలో భారీ ప్రమాదం తప్పింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అక్కడకు చేరుకుని సంఘటన స్థలాన్నిపరిశీలించారు. మండపాన్ని పూర్తిగాతీసివేసి పరిస్థితి చక్కదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పాటిల్ ఆదేశాలు జారీ చేసింది.

## చంద్రబాబు నాయుడు నాకు రాజకీయ గురువు

రెగ్యులర్‌గా తిరుపతి, శ్రీశైలం వెళ్తానన్నారు. ఇప్పటికి శ్రీశైలంలో ఇతర మతస్తులు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. గతంలో శ్రీశైలం దేవస్థానానికి పూలు సరఫరా చేస్తున్న సమయంలో మద్యం, మాంసం దొరికిందన్నారు.

దీనిపైన కేసులు అయ్యాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నుంచి వచ్చిన సమాధానం ఆధారంగా తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. తెలంగాణలో 90 వేల ఎకరాల ఎండోమెంట్ భూములు ఉన్నాయన్నారు. ఇందులో చాలా వరకు టీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు గురయ్యాయని చెప్పారు. దీనిపైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం అమెరికా పర్యటన నుంచి రాగానే దీనిపై లేఖ రాస్తానని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయ ధర్మాదాయ భూములు, పురాతన దేవాలయాల పరిరక్షణపై త్వరలో తమ కార్యాచరణ ఉంటుందని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.

## సర్వే రాళ్లపై జగన్ బొమ్మ తీయడానికి ఏపీ క్యాబినెట్ ఆమోదం..

చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు. ఏపీ క్యాబినెట్ సమావేశంలో గత ప్రభుత్వంలో అప్పటి సీఎం జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్ల అంశం చర్చకు వచ్చింది. సర్వే రాళ్లపై మాజీ ముఖ్యమంత్రి బొమ్మ, పేరు తొలగించాలని పలువురు మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. బొమ్మల పిచ్చితో జగన్ రూ.700కోట్లు ఖర్చు చేశారని మంత్రులు చంద్రబాబుకు తెలిపారు. దీంతో జగన్ బొమ్మ, పేరు తొలగించడానికి క్యాబినెట్ ఓకే చెప్పింది. అలాగే రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మాజీ సీఎం బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కు తీసుకోవాలని తీర్మానించారు. భూముల రీ–సర్వేపై కెబినెట్‌లో రెవెన్యూ శాఖ నోట్ సమర్పించింది. రీ–సర్వే వల్ల తలెత్తిన వివాదాలపై కూడా చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల భూయజమానుల్లో ఆందోళన నెలకొందని మంత్రులు చెప్పారు. రీ–సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది.

## పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం... కానీ తలవంచం..!!

దీనికి సంబంధించి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కీలక పోస్ట్ పెట్టారు. కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీపైన, విలీనం లాంటి దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలని.. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ తమది అని అన్నారు. ఇవన్నీ దాటుకొని 24 ఏళ్ల పాటు నిబద్ధతతో పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పుకొచ్చారు. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రప్రదాన నిలిపామన్నారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని చెప్పారు. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైందని అన్నారు. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది అని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను దుష్ప్రచారాలని మానుకోవాలన్నారు. "పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం... కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా విచారణ పూర్తి కావాలని దేశ సర్వోన్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే తగిన ఆదేశాలు ఇచ్చామని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం గుర్తుచేసింది. ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘు రామకృష్ణ రాజు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.

తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై రెండు సార్లు ధర్మాసనం విచారణ జరిపింది. ఉదయం, మధ్యాహ్నం భోజనం విరామ అనంతరం విచారణ జరిపింది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్ లోని అంశాలు షాకింగ్‌గా అనిపిస్తున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరమని అన్నా రు. కేసులు ట్రయల్ ప్రారంభం కాకుండా... ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. ఆరుగురు జడ్జిలు మారిపోయారు, రిటైర్ అయ్యారని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందిం చిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. కోర్టులో వచ్చిన ఆదేశాలు తప్పు అని, ఇంకో కోర్టులో ఇచ్చిన ఉత్తర్వులు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోర్టుల ఉత్త ర్వులు తప్పు అంటూ చేస్తున్న వ్యవహారానికి ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, సాధారణ కార్య కలాపాలకు ఇది అడ్డంకిగా మారుతోందని రఘురామ కృష్ణరాజు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తు న్నామని, ఎలాంటి అడ్డంకి తమకు రావడం లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. కాగా జగన్ అక్రమాస్తుల కేసులో జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణకు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు హాజరుకాలేదు. దీంతో ఇలాంటి కేసుల విచారణ లో ఇప్పటికే సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గ దర్శకాల ప్రకారం ట్రయల్ జరుగుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. "ట్రయల్ కోర్టులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఏంటో తెలుసుకుంటాయి. సీబీఐకి కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని ఇప్పటికే చెప్పాం. నవంబర్ 11 నుంచి ప్రారంభం అయ్యే వారంలో లిస్ట్ చేయాలి" అని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా వైఎస్ జగన్ కేసుల విషయంలో పెద్ద సంఖ్యలో వాయిదాలు తీసుకుంటున్నారని రఘురామకృష్ణ రాజు చెబుతున్నారు.

## ఢిల్లీ ఎల్జీకి సీఎం కేజ్రీవాల్ లేఖ

బెయిల్ వచ్చినా.. బయటకు రాలేని పరిస్థితిలో అరవింద్ కేజ్రీవాల్ జైల్‌లోనే ఉండిపోయారు. బెయిల్ కోసం ఆయన ప్రస్తుతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయనకు బెయిల్ రాని పరిస్థితి నెలకొంది. అలాంటి పరిస్థితుల్లో ఆగస్ట్ 15వ తేదీ జెండా వందన కార్యక్రమం ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి సీఎం కేజ్రీవాల్ ప్రతీ ఏటా హాజరవుతు వస్తున్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదు. ఇక ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సైతం తీహాడ్ జైల్లోనే ఉన్నారు. ఆయన సైతం ఇదే కేసులో అరెస్టయ్యారు. అలాంటి పరిస్థితుల్లో మరో వారం రోజుల్లో జెండా పండగ వేడుకల్లో ఎవరు పాల్గొంటారంటూ ఓ చర్చ సైతం మొదలైంది. ఆ క్రమంలో మంత్రి అతిషి పేరును పార్టీలోని నేతలు తెరపైకి తీసుకు వచ్చినట్లు సమాచారం. అదీకాక ప్రభుత్వ పరంగా ఏమైనా నిర్ణయాలు వెల్లడించాల్సి ఉన్నా.. మోదీ ప్రభుత్వంపై నిప్పులు చెరగాలన్నా అతిషి ముందుంటారనే విషయం అందరకి తెలిసిందే. దీంతో స్వాతంత్ర్య దినోత్సవ వేళ.. త్రివర్ణ పతాకం ఎగుర వేసే బాధ్యతలు ఆమెకు అప్పగించాలని ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. మరి దీనిపై ఢిల్లీ ఎల్జీ ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎదురు చూస్తుంది.

## సీఎం రేవంత్, సోదరులపై విరుచుకుపడ్డ బాల్క సుమన్

హెూదా లేకున్నా స్పీకర్ దగ్గర వికారాబాద్ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కొడంగల్‌లో తిరుపతి రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను పంచుతుంటే తమ జెడ్పిటీస్ మహిపాల్ అడ్డుకున్నారని తెలిపారు.

ఆస్పత్రి పాలైన రెజ్లర్ వినేశ్ ఫోగట్..

రేవంత్ మరో సోదరుడు కొండల్ రెడ్డికి ఏ హెూదా ఉందని అధికారులతో కలిసి ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ అమెరికా పర్యటనలో స్వచ్ బయోతో రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల ఒప్పందం కుదుర్చుకుందని... ఆ కంపెనీ రేవంత్ మరో సోదరుడు ఎనుముల జగదీశ్ రెడ్డిది అని తెలిపారు. పదిహేను రోజుల క్రితమే ఆ కంపెనీ ఏర్పాటయ్యిందని అన్నారు. ఇవే కాకుండా రేవంత్ సోదరుల ఆధ్వర్యంలో నాలుగు సంస్థలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఈ సంస్థల ద్వారానే రేవంత్ బ్లాక్ మనీని వైట్‌గా మారుస్తున్నారని విమర్శలు గుప్పించారు. ప్రధాన కంపెనిలే కాకుండా రేవంత్ సోదరులు అనేక మైక్రో సంస్థల్లో డైరెక్టర్లుగా ఉన్నారన్నారు. రేవంత్ సోదరులు రియల్టర్లను బెదిరించి విచ్చల విడిగా అవినీతికి పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలు చేశారు.

## రైతుల ఆత్మహత్యలు బాధాకరం

మరణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. రైతులు అధైర్యపడవద్దని.. ఏమైనా సమస్యలుంటే పోరాడి పరిష్కరించుకుందామని తెలిపారు. చావు సమస్య పరిష్కారానికి మార్గం కాదని అన్నారు.

## వినేశ్‌పై అనర్హత వేటు.. స్పందించిన ప్రధాని మోదీ

వేటు పడింది. ఈ మేరకు పారిస్ ఒలింపిక్ నిర్వాహకులు ప్రకటించారు. వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడటంతో క్రీడాభిమానులు భారీ షాక్‌కు గురయ్యారు. బంగారు పతకం సాధించడానికి కేవలం అడుగు దూరంలో ఉండగా ఇలా జరిగిందని సర్వత్ర ఆవేదన వ్యక్తమవుతుంది.

## పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

ఆదిలాబాద్, : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని, ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీంను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తా మని భట్టి చెప్పారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# కన్నేటి వెంకన్నకు దయాకర్ రెడ్డి నివాళులు



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళ గూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచారశాఖలమంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ పదవీకాలం ఈ నెల 6 తో ముగిసి పోవడంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజాపరిషత్ లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించారు. జిల్లా ప్రజాపరిషత్ సీఈవో ఎస్. వినోద్, డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా ప్రజాపరిషత్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ సిఇఓ గా వెళ్లనున్న ఎస్. వినోద్ ను కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఆయన జిల్లాకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డి. టి కి పూర్తి బాధ్యతలు!

ఉదయగిరి, తెలంగాణ ముచ్చట్లు : వరికుంటపాడు డిప్యూటీ తహశీల్దార్ గా ఇక్కడే పని చేస్తున్న చెంచయ్య కు, తాత్కాలికంగా పూర్తి బాధ్యతలు అందజేసినట్లు తెలిసింది.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఈయనకు ఈ బాధ్యతలు అప్పగించడం గమనార్హం.సుమారు ఆరు నెలల క్రితం వరికుంటపాడు కు బదిలీ పై వచ్చిన ఈయనకు రెవెన్యూ విషయాలు , పాలనా పరమైన అంశాలు పై మంచి పట్టు ఉంది.ఉద్యోగులను సమన్వయం చేసుకుని పనులు పూర్తి చేసే విషయం లో నైపుణ్యం ఉండటం తో , కలెక్టరేట్ లోని ఉన్నతాధికారులు ఈయనకు ఈ బాధ్యతలు అప్పజెప్పినట్టు కూడా తెలిసింది. అయితే గత వారం ఎన్నికల సందర్భంగా వచ్చిన తహశీల్దార్ బదిలీ కాగా పల్నాడు జిల్లా నుండి ఎస్ఎండి హుస్సేన్ ను వరికుంటపాడు తహశీల్దార్ గా అధికారులు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ సమాచారం.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం

## - తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మర్యాల. కృష్ణ



కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు : ఎస్సీ వర్గీకరణ పై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మర్యాల. కృష్ణ ,ప్రధాన కార్యదర్శి బండి. విజయ్ కుమార్ అధ్యక్షన బుధవారం కాజీపేట చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు మర్యాల. కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను విభజన చేసే కుట్రలను మానుకోవాలని ఆయన ప్రభుత్వాలను హెచ్చరించారు. జనాభా ప్రాంత ప్రతికన ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, జాతీయస్థాయిలో మాల అను బంధ కులాల సర్వతోభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లా ఉండే మాల,మాదిగ లను విభజించి పాలించే కుట్రలో భాగంగానే ప్రధానమంత్రి మోడీ, అమిత్ షా కను సన్నలతోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చారని రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించక తప్పదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ కోశాధికారి పప్పుల గోవర్ధన్, సి.హెచ్.కొమ్మాలు, కొంద్ర, నర్సింగరావు, ఈసారపు. సత్యనారాయణ, గూడెపు. కుమార్ స్వామి, బండి.రామచందర్, పడిదెల. శేఖర్, జానపట్ల.యాదగిరి, పోతుల.సాంబయ్య, బరాబరి. కుమారస్వామి, బండారి. నర్సింగరావు, కాల మాల. మహేందర్, కాలేశ్వరపు. వెంకటేష్,పరుష. వెంకట్ రాజు (పేరారి), బొబ్బిలి. రాజేందర్, మర్యాల. ప్రవీణ్, పర్లపెల్లి.రాజేష్మధ్యల. కార్తీక్,బారాబరి. శ్రీకాంత్, కుమార్ స్వామి, జగన్, గొర్రె. ఈశ్వర్, సలాకుల. రాజు, చంద్రమౌళి, చలమల్ల. రాజ్ కుమార్, పోతరాజు. రాజేశ్వరరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది, పిల్లలను వారి పిల్లలుగా భావించి, వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, నగరంలోని అల్లిపురం రోడ్, చావా రామయ్య నగర్ లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పరిసరాలు, తరగతి గదులు, టాయిలెట్లు, డార్మెటరీ బ్లాక్, కిచెన్ షెడ్లు, బియ్యం, పప్పు, వంట సరుకులు, కూరగాయల స్టోర్ లను ఆయన పరిశీలించారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించి, వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్, కోడిగుడ్డు పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ పండ్లు ఇస్తున్నది లేనిది అడిగారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఉంటాయి కనుక విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బాధ్యులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. పాఠశాల పరిసరాలల్లో ఎక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు గాని లేకుండా చూడాలని, లోపల పరిశుభ్రతను పాటించాలని అన్నారు. తరగతి గదిలో గాలి, వెలుతురు బాగా ఉండాలని, గదులలో అవసరాన్ని బట్టి, అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రాత్రిపూట విద్యార్థినులు బయటకు రాకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి, సాయంత్రం సమయంలో సబ్జెక్టుల వారీగా వెనుకబడిన పిల్లలకు ప్రత్యేకంగా బోధించి, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బడి పంతులుగా మారి విద్యార్థుల వద్దకు వెళ్లి స్వయంగా విద్యా బోధన చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాల పట్ల ప్రశ్నలడిగి, సమాధానాలు రాబట్టారు. పాఠశాలలో గ్రంథాలయం, తరగతి గదులలోని విద్యార్థినులను పలకరిస్తూ, వారి పాఠాలు, సిలబస్ గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు వారి పుస్తకాలలో నుండి పలు ప్రశ్నలను వేస్తూ వాటిని చదవడం, వ్రాయడంలో మెళకువలు చెపుతూ, విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలను నివృత్తి కలెక్టర్ నివృత్తి చేశారు. పాఠశాలకు వెళ్లే అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

# విలేకరి మృతికి టియుడబ్ల్యూజె (ఐజెయు) సంతాపం

## -మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

## -టియుడబ్ల్యూజె(ఐజెయు) డిమాండ్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మంలో వాయిస్ ఆఫ్ వర్డ్స్ పత్రిక విలేకరిగా పనిచేస్తున్న ఏలేటి వెంకటరెడ్డి (46) మృతిపట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు టియుడబ్ల్యూజె (ఐజెయు) బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దశాబ్ద కాలంగా జర్నలిస్టుగా కొనసాగుతున్న వెంకటరెడ్డి స్వగ్రామం జాన్బాదాండాలో కొందరు తన భూమిని ఆక్రమించారని పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి బుధవారం మృతిచెందారన్నారు. ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె(ఐజెయు) డిమాండ్ చేసింది. ఒకే కుటుంబానికి సంబంధించి ఎకరం భూ వివాదంలో ఇద్దరి ప్రాణాలు బలిగొన్న వ్యక్తిపై పోలీసులు ఉదాసీన వైఖరి అవలంభించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంకటరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) వెంకటరెడ్డి కుటుంబానికి అండగా ఉంటుందని వారు తెలిపారు. వెంకటరెడ్డి మృతిపట్ల సంతాపాన్ని తెలిపిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్రనాయకులు నర్వనేని వెంకట్రావు, ఖదీర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లిశ్రీనివాస్ ఉన్నారు.

# జక్కంపూడి దంపతుల సేవలు చిరస్మరణీయం





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :ఇటీవల మృతి చెందిన తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ మాజీ సర్పంచ్ జక్కంపూడి దంపతుల సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం నాడు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు , సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తో కలసి గ్రామం లోని వారి నివాసానికి వెళ్లి జక్కంపూడి కృష్ణ మూర్తి ఆయన భార్య ప్రేమలత చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారి కుమారులు జక్కంపూడి కిషోర్, రాము లను నామ ఓదార్చి ధైర్యం చెప్పినారు, ప్రజాప్రతినిధులు గా జక్కంపూడి దంపతులు నాలుగు సార్లు సర్పంచ్ హోదాలో ఇరవై ఏళ్ళ పాటు గ్రామానికి చేసిన సేవలను అలానే తనకు జక్కంపూడి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నామ, సండ్ర వెంట సామినేని రామ అప్పారావు, సంకురాత్రి భాస్కర్ రావు, చంద్రశేఖర్, బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీను, బి.ఆర్.ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక
గురువారం 8 -08- 2024






# జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వ తరపున పూర్తి సహాయక సహకారాలు అందిస్తాం

## - వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ లోని సమావేశ మందిరంలో నేత కార్మికులతో కలిసి చేనేత దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం అధికారులు చేనేత వస్త్రాలను ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని ఉత్పత్తి చేసిన చేనేత చీరలను డైరెక్ట్ లో ప్రదర్శనకు విధంగా సూచిస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అన్ని పారిశ్రామిక సంఘం వెల్టూరు కు రూ.20.04,410 ల పావుల వడ్డీ సబ్సిడీ చెక్కును అందజేశారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా పోటీలో ప్రతిభ కనబరిచిన కొత్తకోట విద్యార్థులకు చేనేత కార్మికులకు ప్రశంస పత్రాలు నెమోటోలతో సత్కరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్. పి.డి. డి. ఆర్డిఓ ఉమాదేవి. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ. అడిషనల్ డి ఆర్ డి. సేర్ఫ్ భీమయ్య. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. చేనేత కార్మికులు తదితరులు ఉన్నారు..

# ఎనిమిదో వార్డు ను అభివృద్ధి చేయాలని సిపిఐ నాయకుల ధర్నా




**సదాశివపేట,తెలంగాణ ముచ్చట్లు :** పట్టణంలోని ఎనిమిదవ వార్డు అనగా హనుమాన్ నగర్ కాలనీలో కనీసం రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . ధర్నా అనంతరం మున్సిపల్ కమిషన్ ఉమాదేవి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పి వినోద మాట్లాడుతూ ఎనిమిదో వార్డు కాలనీ ఏర్పడి దాదాపు 20 ఏళ్లు కావస్తున్న అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు ఎన్ని పాలకపక్షాలు మారిన ఆ కాలనీ ఎందుకో మరి అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలోనే ఉంది చినుకు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడి అయిపోతాయి. దానికి తోడు మురికి నీళ్లు చేరి రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారుతుంది. ఈ కాలనీలో ప్రయాణించాలన్నా, రాకపోకలు చేయాలన్న ప్రాణం ఆ చేత పెట్టుకొని పోవాల్సిందే ఎక్కడ గుంత ఉందో ఎక్కడ లేదు ఎక్కడ ఏమి వుందో ఎవ్వరికి ఏమీ అర్థం కాని దుస్తితి అందుకే మున్సిపల్ పాలకవర్గాన్ని కోరేది ఒకటే అది అన్ని విధాలుగా అభివృద్ధికి దూరం ఉన్న హనుమాన్ నగర్ కాలనీ లో కనీసం మొరం కంకర పోయించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.అలాగే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మురికి కాలువ ఏర్పాటు చేయాలని పాలక పక్షానికి సిపిఐ డిమాండ్ చేసింది.ఈవిషయంపై కమిషన్‌కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఏం తాజుద్దీన్ షఫీ ఉమేష్ ఫయాజ్ దుర్గయ్య పోచయ్య షెహా నాజ్‌బేగం కుర్షిద్ బేగం ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలి

## -సైబర్ క్రైమ్ ఏసీపీ






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు:** పెట్టుబడులు– అధిక లాభాల ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్. వి. ఫణిందర్ అన్నారు. బుధవారం నగరంలోని కృషవేణి జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన సైబర్ మోసాలపై అవగాహన సదస్సులో ఏసీపీ మాట్లాడుతూ..ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసపోయినట్లు పలువురు సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని సైబర్ క్రైమ్ మోసాలు గురించి వివరించారు. ముఖ్యంగా అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్ లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే ( సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్) వెంటనే 1930కి కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్. గో. ఇన్ లో రిపోర్ట్ చేయాలని పెర్కొన్నారు. పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతారని, ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారని అన్నారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మొదటి డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, భారీగా పెట్టుబడి పెట్టిస్తారని, తీరా చివరికి మోసం చేస్తారని అన్నారు. కాబట్టి ఇలాంటి పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.ట్రేడింగ్ ద్వారా ఆర్థిక లాభాలు పొందవచ్చని వెబ్‌సైట్, అప్లికేషన్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు బాధితులకు మెసేజ్ చేస్తారు. ముందుగా నిందితులు బాధితుడి ఖాతాలో సొమ్ము జమచేసి పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. తద్వారా లాభాలు వచ్చేలా చేస్తారు. ఇది నమ్మిన బాధితులు సొంత డబ్బులను భారీగా పెట్టుబడి పెట్టి. వాటి లాభాలు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. లాభం ఎంత వచ్చిందో అంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలని నేరగాళ్లు సూచిస్తూ మోసం చేస్తున్నారని, ఇలాంటి లింకులు, మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితులలో అపరిచిత ఫోన్ కాల్స్ మన సమాచారం పిన్ నెంబర్లు ఓటీపీ లు చెప్పరాదని,సోషల్ మీడియా వాడే వారు స్ట్రాంగ్ పాస్ వర్డ్ పెట్టుకోవాలి ప్రొఫైల్ లాక్, తదితర విషయం లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే అద్భుత అవకాశాలను సాధించవచ్చు

## -వాసవి లో ప్రారంభమైన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు






**తాడేపల్లి గూడెం,తెలంగాణ ముచ్చట్లు :** తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో 2024-24 విద్యా సంవత్సరంనకు గానూ బి.టెక్. కోర్సుల్లో ప్రవేశాలు తీసుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులను బుధవారం ఉదయం ప్రారంభించారు. కళాశాలలో బుధవారం ఉదయం నిర్వహించిన తరగతుల ప్రారంభ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావులు జ్యోతి ప్రజ్వలన చేసి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్ లో జాయిన్ అయిన విద్యార్థులు తాము ఎంచుకున్న ఇంజనీరింగ్ కోర్సును ఇష్టపడి చదువుతూ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని తద్వారా అద్భుత అవకాశాలను సాధించడంతో పాటు ఉన్నత స్థానానికి చేరుకోవాడానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు. మంచి బ్రాంచి రాలేదని నిరాశ చెందాల్సిన అవసరం లేదని తనకు కౌన్సిలింగ్ లో వచ్చిన ఏ బ్రాంచి దానిలో మనసు పెట్టి ముందుకు సాగితే మంచి ఫలితాలతో పాటు చక్కని భవిష్యత్తును సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇంజనీరింగ్ సబ్జెక్టులలో పట్టును సాధించినట్లయితే పారిశ్రామిక రంగ అవసరాలకు ఉపయోగపడే విధంగా కోర్సు పూర్తి అయిన వెంటనే ఉద్యోగం సాధించే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు కోట్ల వెంకట రామకృష్ణారావు, సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వరరావు, కోశాధికారి పేరూరి బాల కాశయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు,హౌ టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రాంబాబు తదితరులు ప్రసంగించారు. ప్రారంభంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చేనేత వస్త్రధారణ భారతీయ సంస్కృతి సాంప్రదాయం

## - అగ్గిపెట్టెలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుని గొప్పతనం

## - వెల్టూర్ ఉన్ని చేనేత సహకార సంఘం ప్రెసిడెంట్ చింతల వెంకటయ్య

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** చేనేత వస్త్రాదారణ భారతీయ సంస్కృతి సాంప్రదాయమని, అగ్గిపెట్టిలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుని గొప్పతనం అని పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ ఉన్ని చేనేత సహకార సంఘం ప్రెసిడెంట్ చింతల వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో చింతల వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతల వెంకటయ్య మాట్లాడుతూ.... తెలంగాణలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉందని, చేనేత రంగంపై వేల కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నావని అన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని తెలిపారు. చేనేత కార్మికులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేనేత సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

# కన్నేటి వెంకన్నకు మంత్రి పొంగులేటి నివాళులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాలేరు నియోజకవర్గ బీ బ్లాక్ మాజీ అధ్యక్షులు, మంగళగూడెం మాజీ సర్పంచ్ కన్నేటి వెంకన్న (60) బుధవారం మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# గోకవరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ డి. నరసింహ కిషోర్

## -తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం రూరల్, తెలంగాణ ముచ్చట్లు :** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., గోకవరం పోలీస్ స్టేషన్ ను మరియు డ్రైవర్స్ కాలనీ వద్ద ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. తనిఖీ నిమిత్తం విచ్చేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కి, పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ మరియు స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి, నమోదైన గ్రేవ్ కేసులపై ఆరా తీసారు. అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చినారు. పోలీస్ స్టేషన్ల లోగల సీసీ కెమెరాలను పరిశీలించి వాటి పనితీరుపై ఆరా తీసారు. డి.ఎస్.పి (నార్త్ జోన్) కె. శ్రీనివాసులు గోకవరం పోలీస్ స్టేషన్ యొక్క భౌతిక స్వరూపం, స్థితిగతులు మరియు నేరముల గురించి జిల్లా ఎస్పీ కి వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి గ్రేవ్ కేసులలో పురోగతి సాధించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

TELTEL12273

తెలుగు దిన పత్రిక


# కబ్జాదారుల ఆగడాలకు రైతు బలి

**- పెట్రేగి పోతున్న భూకబ్జాదారులు.. పట్టించుకోని పోలీసులు**

**- ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు**

**- సంచలనం కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు**





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : భూ కబ్జాదారుల ఆగడాలకు ఖమ్మం జిల్లాలో మరో రైతు బలి అయ్యాడు. జులై2న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం పొద్దుటూరులో భూ కబ్జాదారుల ఆగడాలకు బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మరువకముందే.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాలో భూ కబ్జాదారుల దాటికి సన్న చిన్న కారు రైతు ఏలేటి వెంకటరెడ్డి (46) తన పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంటున్న రైతులు ఆత్మహత్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. రైతు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం జాన్ పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకటరెడ్డి , భూపాల్ రెడ్డి అనే అన్నదమ్ములు ఉన్నారు. వీరి వాటాకు వచ్చిన భూమిలో వెంకటరెడ్డి తమ్ముడు భూపాల్ రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్న కు ఎకరం భూమిని విక్రయించాడు. డబ్బులు చెల్లింపులో అలసత్వం వహించి విడతల వారీగా చెల్లిస్తూ భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా గుట్టు సప్పుడుగా ప్రాంసరీ నోట్, అగ్రిమెంట్ పత్రాల పై సంతకాలు తీసుకొని గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సరిహద్దుల విషయంలో మరో మారు తప్పుడు పత్రాలు సృష్టించి సంతకాలు తీసుకొని ఆ భూమిని తన వశం చేసుకునేందుకు ప్రయత్నించాడు. వీరన్న ఆగడాలు తట్టుకోలేక భూపాల్ రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై 2021లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో జాటోతు వీరన్న కొనుగోలు చేసిన భూమి సాగుకు అనుకూలంగా లేదని భావించి, భూపాల్ రెడ్డి అన్న వెంకటరెడ్డి భూమి ని దాదాపు అర ఎకరం మేరా సరిహద్దు భూమిని కబ్జా చేసి సాగు చేయటం ప్రారంభించాడు. దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన వెంకటరెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాడు. పలు దఫాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. వీరన్న పై పోలీసులు పలు సెక్షన్ల కింద గతంలో కేసులు నమోదు చేశారు. ఈ వివాదంలో ఇరువురు కూడా కోర్టును ఆశ్రయించి ఎవరికి వారుగా పై చెయ్ సాధించారు. ఈ వివాదం దాదాపు గత 10 సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. సుడో మావోయిస్టుగా పేరు ఉన్న జాటోత్ వీరన్న తరచూ ఏదో ఒక వివాదంలో తలదురుస్తూ దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడే వీరన్న ను ఎదుర్కొనే శక్తి వెంకటరెడ్డికి లేకుండా పోయింది. ఈనెల నాలుగో తేదీన ఆదివారం ట్రాక్టర్ సహాయంతో తను ఆక్రమించిన భూమిని దున్నుతూ పొలం వేసేందుకు వీరన్న సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెంకటరెడ్డి తన పొలానికి వచ్చి చూడగా అప్పటికే ట్రాక్టర్ సహాయంతో వీరన్న తో పాటు అతని కుటుంబ సభ్యులు నాట్లు వేసే పనిలో నిమగ్నమే ఉన్నారు. ఆ పనులను ఆపమని వెంకటరెడ్డి ఎంత వేడుకున్నా కూడా వారు వినలేదు. పోలీసులకు ఫిర్యాదులు అనేకమార్లు చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. మరోవైపు తన పొలం కండ్ల ఎదుటే కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊరుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటరెడ్డి తన పొలంలో ఉన్న పురుగుల మందు తాగి సెల్ఫ్ వీడియో తీసుకున్నాడు. తన చావుకు జాటోత్ వీరన్న అతని కుటుంబ సభ్యులేనని, పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తన సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్తం చేశారు. ఈనెల 4న పురుగుల మందు తాగిన వెంకటరెడ్డి మూడు రోజులు పాటు ఖమ్మంలోని శ్రీ రక్ష ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకట్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు జాటోత్ వీరన్న తో పాటు మరో ఆరుగురుపై 306 రెడ్ విత్, 447,427 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపారు.

**ఖమ్మం జిల్లాలో వరస ఘటనలు**

ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్న కూడా ఇటుపోలీసులు అటు మంత్రులు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోలేకపోవడం తీవ్ర చర్చంగా మారింది. నిన్న పొద్దుటూరులో లేడు ఖమ్మం రూరల్ లో చోటు చేసుకున్న రైతుల ఆత్మహత్యల ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయంతో ఇటుప్రజలు అటు అన్నదాతలు ఉన్నారు. పోలీసుల నిర్లక్ష్యానికి, భూ కబ్జాదారుల ఆగడాలకు మరిన్ని ప్రాణాలు పోతాయేమోనని జనం భయంతో వణికిపోతున్నారు. భూ కబ్జాదారులను ఉక్కు పాదంతో అణచిన్నప్పుడే కొంతైనా ప్రయోజనం చేకూరుతుంది.





# క్రీడాభివృద్ధికి కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఆగష్టు 7: స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి అమలు చేయడం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించి, క్రీడాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా స్టేడియం నిర్మాణ పనులు వేగవంతం గావించాలని, క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియం వద్ద షాపులు నిర్మించి జిల్లా క్రీడాధికార సంస్థకు ఆదాయ వనరులు లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడ క్యాలెండర్ రూపొందించి అమలు చేయాలన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని ఆర్థికంగా పటిష్టం చేసేందుకు పంచాయతీల ద్వారా పన్నుల వసూళ్లలో 3 శాతం స్పోర్ట్స్ సెస్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఖాతాకు జమ చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఎస్పి ఆర్. గంగాధర్ రావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు శాఖ పరంగా తమ వంతు సహకారం అందిస్తామని, క్రీడారంగంలో కృష్ణాజిల్లా అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామన్నారు. తొలుత సమావేశంలో కమిటీ సభ్య- కన్వీనర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే. ఝాన్సీ లక్ష్మి అజెండా అంశాలు వివరించారు. ఇండోర్ స్టేడియం వద్ద ప్రహరీ నిర్మాంచవలసిన అవసరం ఉందని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కమిటీ సభ్యులు డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ జి గీతా బాయి, డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్ , జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎస్. కిషోర్ కుమార్, ఎన్. గాయత్రి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే. వెంకట్రావు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల విషయంలో అవినీతి జరిగింది

**- ప్రభుత్వ వైద్య కళాశాలలో సిబ్బంది కొరత - అధికంగా మంజూరైనా నియామకాల్లేవు - గత పాలకుల నిర్వాకం అలా ఉంది - కళాశాలలో సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు - సౌకర్యాలు మెరుగుపరచకుండా వైకాపా వారు గాడిదలు కాచారా..? - సిబ్బంది కొరత... ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయాలను వైద్య శాఖ మంత్రి దృష్టిలో పెట్టాము - ఒక్కొక్కటిగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - ప్రభుత్వ వైద్య కళాశాల పరిశీలన**




రాజమహేంద్రవరం, తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం, తదితర అంశాల్లో అవినీతి జరిగిందని, రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ, సిబ్బంది కొరత చాలా ఉందని, వైద్య కళాశాల పరిస్థితి ఇలా ఉంటే విద్యార్థులకు మెరుగైన బోధన ఎలా అందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సెంట్రల్ జ్కైల్ ఎదురు రోడ్డులో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం ఆయన కూటమి నాయకులు, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ, ప్రొఫెసర్లు ఇలా 650 మంది సిబ్బంది కావాల్సిన అవసరం ఉందన్నారు. కానీ 338 సిబ్బంది మంది మాత్రమే ఉన్నారని ఇంకా 314 ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. కళాశాలలో మౌలిక వసతులు లేవన్నారు. శాశ్వత భవనాలు, నిర్మాణం చాలా జాప్యంగా జరుగుతోందని, ఇలా చాల లోటుపాట్లు ఉన్నాయన్నారు. గతంలో వైయస్ఆర్ సీపీ ఇలా ప్రశ్నించిన వారు ఎవ్వరూ లేరని, మెడికల్ కళాశాల పేరుతో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. మన పక్క రాష్ట్రం తెలంగాణలో వైద్య కళాశాల నిర్మాణం కేవల్ల 150 కోట్లతో చేపడితే మన రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం మాత్రం 450 కోట్లతో చేపట్టి అవినీతికి పాల్పడిరదని ఆరోపించారు. సౌకర్యాలు లేక విద్యార్థులు సతమతం అవుతున్నారని, ల్యాబ్స్ , మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు ఉన్నా వాటిని నడపడానికి డ్రైవర్లు లేరన్నారు. ఇన్ని లోపాలు చూస్తుంటే గత పాలకులు వైయస్ఆర్ సీపీ నేతలు గత సంవత్సరం గాడిదలు కాసినట్టు అనిపిస్తోందని మండిపడ్డారు. వారి అజాగ్రత్త వల్ల కేంద్రం రాష్ట్రానికి అక్షింతలు వేస్తోందన్నారు. వైకాపా వారి నిర్లక్ష్యం, అవినీతి కారణంగా సెంట్రల్ హెల్త్ డిపార్ట్మెంట్ వారు పీజీ సీట్లు ఆపేసారని, ఫ్యాకల్టీ కొరత లేకుండా చేస్తేనే సీట్లు నింపుతామని తెలిపారన్నారు. వైద్య కళాశాల పురోగతి, ఇక్కడి సదుపాయాలపై వైయస్ఆర్ సీపీ నేతలు ఎప్పుడైనా సమీక్షించారా..? అని ప్రశ్నించారు. జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు అన్యాయం చేశారు కాబట్టి ప్రజలు ఓడిరచారన్నారు. జియోన్ అందుల పాఠశాలకి వెళ్లి వైయస్ఆర్ సీపీ వాళ్ళు ప్రతాపం చూపించారని, జియన్ పాఠశాల వారికి పూర్తిగా తాము న్యాయం చేస్తామన్నారు. గత పాలనలో అనేక తప్పిదాలు జరిగాయని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు జీవితాలతో వైయస్ఆర్ సీపీ ఆడుకున్నారన్నారు. ఈ ఏడాది కొత్తగా మరికొన్ని కాలేజీలకు అనుమతి రావాల్సి ఉందని, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు పెరగాల్సి ఉందని, కానీ జగన్ ప్రభుత్వ నిర్వాహకం వల్ల కొత్త కాలేజీలకు ఎన్ఎంసి అనుమతి రాలేదన్నారు. నిర్మాణాలకు నిధులు కేటాయించకపోవడం ఇచ్చిన నిధులు పక్కదారికి మళ్లించడం కారణంగా కొత్త కాలేజీలు సిద్ధం కాలేదని, పైగా నిర్మించిన భవనాలు కూడా ఎన్ఎంసీ ప్రమాణాలకు అనుగుణంగా లేవన్నారు. దాంతో జగన్ ప్రభుత్వ తప్పిదాలకు ఇప్పుడు రాష్ట్రం పరిహారం చెల్లించాల్సి వస్తుంది. వైద్య విద్యను వైద్య ఆరోగ్య రంగాన్ని భ్రష్టు పట్టించారు అనడానికి మెడికల్ కాలేజీల దుస్థితి ఉదాహరణగా నిలుస్తుందని ఆయన అన్నారు కాంట్రాక్టర్ ఇంకా పూర్తి స్థాయిలో పనులు పూర్తిచెయ్యలేదని, అసంపూర్తగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు డెడ్ లైన్ ఇస్తూనే పూర్తిచెయ్యలేక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య కళాశాలకు సంబంధించి నెలకొన్న సమస్యల గురించి, సదుపాయల కల్పన కోసం ఆరోగ్యశాఖ మంత్రికి ప్రతిపాదన పెట్టామన్నారు.

# "ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి"




పెడన, తెలంగాణ ముచ్చట్లు : శ్రీబొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె సి యస్వీ రామారావు అధ్యక్షతన రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు రవీంద్ర నాథ్ ఠాగూర్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు.ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ గురించి మాట్లాడం చాలా సంతోషంగా ఉందని ఠాగూర్ చిన్నప్పటి నుండి స్వేచ్ఛాభావాలు కలవారని మాతృభాష పై ఎంతో అభిమానం కలవారని సంగీతం,కవిత్వం, బొమ్మలు గీయటం అలవాటుగా చేసుకుని ఎన్నోఉత్తమ రచనలు చేశారంన్నారు.ఠాగూర్ ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ప్రతిఒక్కరూ ఆడుతూ-పాడుతూ-స్వేచ్ఛగా ఆనందంగా విద్యార్థులు విద్యని అభ్యసించాలనే భావనతో శాంతి నికేతన్ ను స్థాపించారని విజయవంతంగా నిర్వహించారు ఠాగూర్ అని , వారు వ్రాసిన గీతాంజలి అనే కావ్యానికి నోబుల్ బహుమతి అందుకున్నారని , మనమందరం పాడుకునే జాతీయ గీతం" జనగణమన "ను రచించిన మహనీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని సందేశాన్నిఅందజేశారు. ఈకార్యక్రమంలో ఇంగ్లీషు క్లబ్ ఏర్పాటు చేయండంలో విశేషకృషిచేసిన కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు బి రూపానాగశ్రీని ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులుఅభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ,సైదా ,రూపానాగశ్రీ, గంగాధర్,రాజ్యలక్ష్మి ,దుర్గ ,మధులత ,ఉదయభాస్కర్ మరియు



## తహసిల్దారుకు శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి, దారపనేని

పామూరు, తెలంగాణ ముచ్చట్లు : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బుధవారం నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన బీవీ రమణారావుకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి శుభాకాంక్షలు తెలిపి, కలియుగ దైవం శ్రీ తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ప్రజా సమస్యలే..పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య, టి ఎన్ ఎస్ వి జిల్లా మాజీ కార్యదర్శి పోక నాయుడు బాబు, ఎర్ర సింగ్ రాయుడు, తుమ్మ ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అద్వితీయం.... అమ్మ పాల వారోత్సవం!

ఉదయగిరి, తెలంగాణ ముచ్చట్లు : వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి లో తల్లి పాల వారోత్సవ కార్యక్రమం బుధవారం విజయవంతం గా జరిగింది.మొత్తం 29 సెంటర్లకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు ,గర్భవతులు బాలింతలు పాల్గొనడం విశేషం.బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి ని పెంచి, మేధస్సు ను , శారీరక పట్టుత్వాన్ని పెంచేది తల్లి పాలే నని అంగన్వాడీ సూపర్ వైజర్ జేవిఎస్ఆర్ కళావతి అన్నారు.ఈ సందర్భంగా నలభై ఆరు రకాల పిండి వంటకాలను తయారు చేసి, సమావేశం లో ఉంచటం పలువురిని అబ్బుర పరిచింది.పౌష్టిక ఆహారం కలిగి ఉండే ఆకు కూరలు ,చిరు ధాన్యాలు ,పిండి పదార్ధాలతో కూడిన వంటకాలు కనువిందు చేశాయి.అలాగే మాతృత్వ విలువలను గుర్తు చేస్తూ వేసిన రంగ వల్లులు కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో సర్పంచ్ అరవ మహేష్, హెడ్ మాస్టర్ సుబ్రమణ్యం , రవీంద్ర, ఏఎన్ఎం ఉష, అంగన్వాడీ టీచర్లు , గర్భవతులు, బాలింతలు తో పాటు ఆశా కార్యకర్త రాధ తదితరులు పాల్గొన్నారు.

## గోతులు పూడ్చండి మహాప్రభో



విస్సన్నపేట,తెలంగాణ ముచ్చట్లు : తిరువూరు మైలవరం నియోజకవర్గాల ముఖద్వారాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు గోతులు పూడ్చివేయాలని సర్వత్రా కోరుతున్నారు. మైలవరం నియోజకవర్గ బోర్డర్ మరోవైపు తిరువూరు నియోజకవర్గ బోర్డర్ విసన్నపేట మండలం ముఖ ద్వారం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలియజేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన రహదారులపై ఉన్న భారీ గోతులకు రిపేర్లు చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

## అఖిల భారత సదస్సులను విజయవంతం చేయండి



గుంటూరుతెలంగాణ ముచ్చట్లు : ఛత్తీస్ గడ్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలపై దమనకాండ కు పాల్పడుతున్నాయని, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీలు ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుతున్నారని చెప్పారు. అక్కడ ఉన్న ఖనిజ సంపాదను అంబానీ అదానీలకు దోచి పెట్టేందుకు నరేంద్ర మోడీ ఆదివాసీలపై కగారి పేరుతో యుద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో ఆదివాసి హక్కులపై అఖిలభారత సదస్సును ఆగస్టు 9 ,10 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరించాలి

### - చేనేతకు జీవం పోయాలి .. ఎమ్మెల్యే అంజిబాబు

### - ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 10వ జాతీయ చేనేత దినోత్సవం



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరించాలని, చేనేతకు జీవం పోయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పద్మశాలి సంఘం, కరికాల సంఘం, దేవాలయ సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 10వ జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ చేనేత ఒక కళాత్మకమైన పరిశ్రమ అని, మన రాష్ట్రంలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెదన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని అన్నారు. చేనేత రంగానికి జీవం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాష్ట్రంలోని ఎన్ డిఏ ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుందని, ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత కార్మికుల సమస్యలు, సూచనలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చేనేత వస్త్రాలు కొనుగోలు ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సాహం లభిస్తుందని, కాలం గడిచిన కొద్దీ యంత్రాల మీద తయారయ్యే వస్త్రాలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, సంఘం అధ్యక్షులు టిడివి శివప్రసాద్, ఉపాధ్యక్షులు జ్ఞానపాటి మధుసూదన్ రావు, కార్యదర్శి జి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కే లక్ష్మణ్ స్వామి, పైపురి సతీష్, ఎస్ సత్యనారాయణ, కరాచీ సత్యవేణి, ఏం శ్రీనివాసులు, కాపా త్రినాధ్, డి కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రసముద్రం బాధాపురం లో తల్లిపాల వారోత్సవాలు



దొనకొండ,తెలంగాణ ముచ్చట్లు : మండల కేంద్రంలోని రుద్రసముద్రం గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా పాలు ఇచ్చే తల్లులు గర్భవతులకు సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లి జన్మనిచ్చిన గంటలోపు తన ముర్రుపాలను బిడ్డకు పట్టడం మరిచిపోవద్దని అవి అమృతం లాగా రోగ నిరోధక శక్తిని కలిగిస్తాయని తల్లులకు గర్భవతులకు వివరించారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని ఈ కారణంగా పిల్లలు తరచూ అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఎఫర్ట్ ఎన్జీవో నుండి కే భారతి మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త లలితమ్మ పాలు ఇచ్చే తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు. బాధాపురం గ్రామంలో దొనకొండ పంచాయతీ పరిధిలోని బాధాపురం గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా అంగన్వాడి కార్యకర్త బందేల కుమారి ఆధ్వర్యంలో బాలింతలు గర్భవతుల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాన్పు అయిన గంటలోపు మురుపాలు త్రాపించాలి మురుపాలలో వ్యాధి నిరోధక శక్తి 8 రెట్లు ఐక్య శక్తి ఉంటుందని తెలిపారు. బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లుపాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ. ఇన్యాసమ్మ ఏఎన్ఎంలు ఆశలు పాలిచ్చే తల్లులు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు పెరగాలంటే స్వదేశీ ఉత్పత్తులు పెరగాలి

### -విదేశీ వస్తువులకు స్వస్తి చెప్పి స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించుకుందాం - యువత ఉద్యోగుల కోసం కాకుండా స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

### -అఖిల భారతీయ స్వదేశీ జాగరణ మంచ్ సంఘటక్ - కశ్మీర్ లాల్

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : విదేశీ వస్తువులకు స్వస్తి చెప్పి స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అవగాహన కల్పించాలని అఖిల భారతీయ స్వదేశీ జాగరణ మంచ్ సంఘటక్ (ఇన్ ఛార్జ్) కశ్మీర్ లాల్ అన్నారు. స్థానిక గౌతమి సేవా సమితి భవనంలో బుధవారం జరిగిన స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా సమావేశానికి జిల్లా కన్వీనర్ వేమిరెడ్డి హరికృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి కశ్మీర్ లాల్ మాట్లాడుతూ యువత ఉద్యోగుల కోసం వెతుకులాడకుండా స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని, చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని తోటివారికి ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని అన్నారు. స్వయం ఉపాధి చేసుకునే వారికి అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర మహిళా సంయోజక్ పావని, జిల్లా కన్వీనర్ వేమిరెడ్డి హరికృష్ణలు మాట్లాడుతూ దేశంలో ఉపాధి అవకాశాలు పెరగాలంటే స్వదేశీ ఉత్పత్తుల వాడకం పెరగాలని, తద్వారా దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని, స్వదేశీ తయారీ సంస్థలను ఆదరించాలని, అవి కూడా నాణ్యమైన మేలైన ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.



## పట్టుబడ్డ 550 రేషన్ బియ్యం

అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం .మండలం లోని చింతలపాలెం గ్రామ సమీపంలో బుధవారం ఒక లారీలో తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. లారీ లో తరలిస్తున్న 550 బస్తాల బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లారీ ని కూడా సిజ్ చేసినట్టుగా సంబంధిత అధికారులు తెలిపారు. పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని కంభం ప్రభుత్వ గోదాముకు తరలించినట్లుగా అధికారులు తెలిపారు.

## కంభం చెరువు ను సందర్శించిన జిల్లా కలెక్టర్



అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా కంభం మండలం. చారిత్రక కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ.తమీమ్ అన్సారియా అన్నారు . బుధవారం గిద్దలూరు నియోజకవర్గం లో పర్యటించిన ఆమె మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తో కలిసి కంభం చెరువును పరిశీలించారు. ఈ చెరువుకు సంబంధించిన వివరాలను చారిత్రక నేపథ్యాన్ని అధికారులు ఆమెకు వివరించారు. 5917 ఎకరాలకుపైగా విస్తీర్ణం కలిగిన ఈ చెరువు కింద సుమారు 7వేల ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు సంబంధిత అధికారులు ఆమెకు వివరించారు. ఈ చెరువులో 2.952 టిఎంసిల నీటిని నిలువ చేసుకోవచ్చని ప్రస్తుతం 0.182 టీఎంసీల నీరు ఉందని తెలిపారు. చెరువు స్లూయిజ్ కు మరమ్మతులు పూర్తి చేశామని ఈ చెరువు కట్టను సుందరీకరించేందుకు 67 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఇరిగేషన్ డి.ఈ.జాకీర్ అహ్మద్ వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా ఈ చెరువును అభివృద్ధి చేయటంపై దృష్టి సారిస్తామని ఆమె అన్నారు.

## విలువలతో కూడిన రాజకీయం "మాదాల" సొంతం!



ఉదయగిరి, తెలంగాణ ముచ్చట్లు : విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ,రాజకీయాలకే వన్నె తెచ్చిన వ్యక్తి ఎంపీటీసీ సభ్యుడు మాదాల రామచంద్ర అని వక్తలు కొనియాడారు.ఇటీవల గుండెపోటు తో మరణించిన రామచంద్ర పెద్ద కర్మ ను పురస్కరించుకుని ,హైదరాబాదు లోని కూకట్ పల్లి లో బుధవారం జరిగిన సంతాప సభ లో పలువురు, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.అనంతపురం ఎంఎల్ఏ దగ్గుపాటి వెంకట కృష్ణ,ఉదయగిరి మాజీ ఎంఎల్ఏ బొల్లినేని వెంకట రామారావు, కావలి మాజీ ఎంఎల్ఏ వంటేరు వేణుగోపాల్ రెడ్డి , కలిగిరి మాజీ ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వర్లు , తలపనేని మధు సుధన్ నాయుడు,ఉండేలా గురవా రెడ్డి , బొందల రఘు రామి రెడ్డి,మాజీ సర్పంచ్ గురవయ్య నాయుడు, ఎండ్లూరి వెంకటేశ్వర్లు చౌదరి, సీనియర్ జర్నలిస్టు వి రామచంద్ర మూర్తి,వరికుంటపాడు మండల వైసిపి కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు, టీడీపీ నాయకుడు ఆంద్రా బాల గురవారెడ్డి, జడ్పిటీసీ సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర , గొడుగులూరి మాలకొండ రాయుడు, పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## నూతన తహసిల్దార్ మల్లిఖార్జున స్వామిను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య మరియు జిల్లా రైతు కార్యదర్శి వెంకటపతి రాజు

కౌతాళం తెలంగాణ ముచ్చట్లు : నూతనంగా మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన మల్లిఖార్జున స్వామి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజలకు మెరుగైన ప్రజాసేవ, సంక్షేమం,విద్య,వైద్యం మరియు రైతన్నలకు సేవ అందించాలని కోరుతూ రాజకీయ నాయకులకు మరియు అధికారులకు స్నేహపూర్వకమైన బంధంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు రామలింగ అన్న,కురువ విరేష్, రాజనందా,లక్కే గోవిందు,యువ నాయకులు తెలుగు యువత సతీష్ నాయుడు,సురేష్ నాయుడు,ముఖన్న, కాకం, జనసేన రామాంజినేయులు,చిరు,అమ్మ వలీ,మల్లయ్య, గొట్టయ్య,గురు,ఈరన్న,రమేష్,పంపన్న,శ్రీరామ్, షేక్,మద్రి గౌడ్,నాగరాజు,సల్మాన్,మైభు మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## కౌలు రైతు కార్డుల ప్రక్రియ పూర్తి చేయాలి!



ఉదయగిరి, తెలంగాణ ముచ్చట్లు : దారిద్ర్య రేఖకు దిగువన ఉండే రైతులకు వ్యవసాయ కూలీ లకు, బహు ప్రయోజనకారి అయిన కౌలు రైతు కార్డులకు సంబంధించిన ప్రక్రియ, సత్వరమే పూర్తి చేయాలని ఇన్చార్జి తహశీల్దార్ చెంచయ్య స్పష్టం చేశారు.బుధవారం వరికుంటపాడు రెవెన్యూ కార్యాలయం లో జరిగిన విఆర్ఓ , విఏఏ ల సమావేశం లో ఆయన మాట్లాడారు.కౌలు రైతులకు మేలు చేకూర్చే సీసీఆర్సి కార్డుల ప్రక్రియ ను వేగ వంతం చేయాలని కోరారు.వ్యవసాయాధికారి పి రవికుమార్ మాట్లాడుతూ ,వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విఏఏ లు, విఅర్ఓ లు సమన్వయం తో పని చేసి పారదర్శకం గా అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో విఆర్ఓ లు, విఓఏ లు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు ధరిద్దాం

### - చేనేత కార్మికులకు సహకారాన్ని అందిద్దాం
### - మోదీ పిలుపుతో బిజెపి కార్యకర్తల పునరుత్తేజం



తాడేపల్లి గూడెం, తెలంగాణ ముచ్చట్లు :చేనేత కార్మికుల దినోత్సవము సందర్భంగా తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీస్ సెంటర్లో ఆప్కో చేనేత వస్త్ర దుకాణంలో చేనేత వస్త్రాలను రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం అసెంబ్లీ కన్వీనర్ ఈతకోట భీమ శంకరరావు( తాతాజీ ) చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. చేనేత వస్త్రాలు ధరిద్దాం చేనేత కార్మికులకు సహకారాన్ని అందిద్దాం అనే నినాదంతో ప్రధాన నరేంద్ర మోడీ పిలుపుతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, రామగాని సత్యనారాయణ, మారిశెట్టి వెంకట నరసింహమూర్తి,చిట్యాల రాంబాబు, చేకూరి గంగాధర్, ఇమ్మంది బెనర్జీ, నారాయణ, ఏ.వెంకటేశ్వరరావు, ఆ పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా రేషన్ మాఫియా

## - మామూళ్ల మత్తులో అధికారులు



అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు :ప్రకాశం జిల్లా కంభం బేస్తవారిపేట అర్ధవీడు మండ లాలలో యదేచ్చగా సాగుతున్న పిడియస్ రైస్ రవాణా చేస్తున్న రేషన్ మాఫియాను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమైతున్నారని ఆయా మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న పల్లె ప్రాంతాలకు వాహనాలలో రేషన్ బియ్యాన్ని తరలిస్తూ పక్క గ్రామాల్లో ఉన్నటువంటి దళారులకు రేషన్ డీలర్లే అమ్ముతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి గ్రామానికి ఒకటి రెండు చోట్ల కొన్న బియ్యాన్ని డంపు చేస్తూ వారంలో ఒకరోజు డంపు చేసిన రైస్ వాహనాలకు ఎక్కిస్తూ రవాణా చేస్తున్నారు. బేస్తవారిపేట మండలం బేస్తవారిపేట టౌన్ లో అక్రమంగా లారీలో తరలి వెళ్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు డ్రైవర్ ని అదుపులో తీసుకొని విచారణ చేపట్టారు. సంబంధిత అధికారులు పలు పర్యాయాలు షాపులపై కేసులు నమోదు చేసిన డీలర్ల పనితీరు మారటం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇది ఇలా ఉంటే జిల్లాకు మారుమూల ప్రాంతమైన అర్ధవీడు మండలం రెండు లోయలగా ఏర్పడడంతో వెలగలపాయ లోయ అర్ధవీడు లోయ రెండు లోయలు కలిసి నాగులవరం దగ్గర కలుసుకుంటాయి. ఇదే అదునుగా రెండు లోయల డీలర్లు రాత్రి సమయంలో రేషన్ షాపుల నుంచి తమకు నచ్చిన వాహనాలతో నాగులవరం నర్వ వద్ద చుట్టుపక్కల ఉన్నటువంటి గృహాలలో డంపింగ్ యార్డ్ గా చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా అక్రమలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధించిన అధికారులపై ఉందని మండల ప్రజలు ఆరోపిచ్చున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీర్చుకొని ఇలాంటి అక్రమాలకు పాల్పడే డీలర్ లను రద్దుచేసి నూతనంగా డీలర్లను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చేనేత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి

### -జిల్లాలో 10 వ జాతీయ చేనేత దినోత్సవం
### -ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : పశ్చిమ గోదావరి జిల్లాలో చేనేతను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత వస్త్రాలను ధరించడంతో పాటు, వాటిని ధరించడంలో వున్న సౌలభ్యంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం స్థానిక డిఎన్ఆర్ కళాశాల సిల్వర్ జూబ్లీ సమావేశం మందిరం నందు జిల్లా చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 10వ జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో చేనేత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. చేనేత వస్త్రాలు కొనుగోలు ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సాహం లభిస్తుందన్నారు. వస్త్రాలు ధరించడంలో సౌలభ్యంతో పాటు, ఆరోగ్యపరంగా కూడా మంచి చేకూరుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 95 శాతం చేనేత ఉత్పత్తులు మన దేశం నుండే ఉన్నాయన్నారు. స్వదేశీ ఉద్యమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులు చేనేతకు మంచి ఆదరణ తీసుకొచ్చారని, కాలం గడిచిన కొద్ది యంత్రాల మీద తయారయ్యే వస్త్రాలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. నేటి యువతకు చేనేత వస్త్రాల గురించి పెద్దలు చెప్తే గానీ తెలియని విషయంగా మారిందన్నారు. మగ్గంపై చేనేత వస్త్రాలు దశలవారీగా ఎలా తయారు చేస్తారో విద్యార్థులు స్వయంగా పరిశీలిస్తే అవగాహన వస్తుందన్నారు. చేనేత వస్త్రం తయారీలో కార్మికుల కష్టం చాలా ఎక్కువ ఉంటుందని, ఒక విధంగా చెప్పాలంటే ఆ వస్త్రాలకు మనం చెల్లించే ఖరీదు తక్కువే అన్నారు. విద్య ఎంత ముఖ్యమో, అలాగే సమాజంలో మమేకమై వివిధ వర్గాల సమస్యలపై దృష్టి సారించడం కూడా ఇంతే ముఖ్యమన్నారు. దీనివలన సమాజానికి మన వంతు సహాయం, మద్దతు లభిస్తుందని విద్యార్థులకు హితబోధ చేశారు. జిల్లా సుమారు 1,027 మంది చేనేత కార్మికులు ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో నా దృష్టికి తీసుకువచ్చిన చేనేత కార్మికుల సమస్యలు, సూచనలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేత అభివృద్ధికి ఆలోచన చేస్తున్నారని, త్వరలో ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. చివరిగా సిద్ధాని విఘ్నేశ్వర రావు, సమతం చిన్న సముద్రం లింగం ఇద్దరు చేనేత కార్మికులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువాను కప్పి పూలదండ వేసి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.రామయ్య, ఏడిఓ జి.గుర్రాజు, విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకువాడ రంగసాయి, డియన్ఆర్ కళాశాల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహారాజు, వైస్ ప్రెసిడెంటు గోకరాజు పాండు రంగరాజు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం సంజీవరాయునిపేట పంచాయతీ లోని దంతెరపల్లె గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ మహొత్సవా కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా వారికీ ఆలయ కమిటీ సభ్యులు పూజారులు గ్రామస్థులు పూలమాల శాలువాలు వేసి మేళాతాలాలతో ఘణ స్వాగతం పలికారు.



## శ్రీసాయిదర్శిని క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : భీమవరం - చినరంగని పాలెం సెంటర్ లో నూతన శ్రీసాయిదర్శిని క్యాంటీన్ ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. భోజన ప్రియులకు నోరూరించే వంటకాల రుచులను ఆతిథ్యం అందించేందుకు శ్రీసాయిదర్శిని క్యాంటీన్ ప్రారంభించడం శుభ పరిణామమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. నిర్వాహకులు మేకల రమేష్, బండారు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ విభిన్న ఆహార రుచులను మాప్రియ ఖాతాదారులకు అందిస్తామని అందరికీ ఇష్టమైన వెజ్ అండ్ నాన్ వెజ్ రుచులను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు ప్రదీప్, కోటిపల్లి రంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో వయనాడ్ బాధితుల కోసం ప్రభాస్ రూ.2 కోట్లు




హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : కేరళలోని వయనాడ్ విపత్తు బాధితుల పట్ల రెబల్ స్టార్ ప్రభాస్ తన పెద్ద మనసు చాటుకున్నారు. వారికి అండగా నిలిచేందుకు ఆ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 కోట్లు విరాళమిచ్చినట్లు ఆయన టీమ్ ప్రకటించింది. ఇప్పటికే అల్లు అర్జున్ రూ.25 లక్షలు, చిరంజీవి, రామ్చరణ్ కలిపి రూ. కోటి ఇచ్చారు. అటు సూర్య, విక్రమ్, మమ్ముట్టి, మోహన్లాల్, నయనతార వంటి స్టార్స్ కూడా కేరళకు అండగా నిలిచారు.

## ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### - సి ఐ రామ్ నాయక్, ఎస్సై సైదు బాబు



పామూరు,తెలంగాణ ముచ్చట్లు : ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అని సిఐ రామనాయక్ అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం బ్యాటరీ ఆటోల డ్రైవర్లు ట్రాఫిక్ పట్ల అవగాహన సదస్సు సీఐ రామనాయక్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా సిఐ రామ్ నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను, నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని వారికి హెచ్చరించారు. అతివేగం ఆటోను నడపడం, మరియు ట్రాఫిక్ వ్యా అంతరాయం కలిగించడం , ఆటో డ్రైవర్లకు నిర్ణీత వయసు లేకుండా ఆటోలను నడిపితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. ఇటీవల నేరాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై సైదు బాబు ,బ్యాటరీ ఆటో డ్రైవర్లు, ఓనర్లు, తదితరులు పాల్గొన్నారు


## అక్రమ కలప పట్టివేత!

ఉదయగిరి, తెలంగాణ ముచ్చట్లు : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి మండలం, నేలటూరు పంచాయతీ పరిధిలోని సర్వరాబాదు లోని, వివాదాస్పద భూములలో కొందరు జామాయిల్ కర్ర ను నరికి తరలిస్తుండగా ,ఫారెస్ట్ , రెవెన్యూ,పోలీస్ శాఖ సంయుక్తం గా దాడులు జరిపి ,కలప లోడు తో వెళ్తున్న లారీ ని బుధవారం సాయంత్రం పట్టుకున్నారు.సర్వే నంబర్ 1284 లోని భూమి రెవెన్యూ కోర్టు లో విచారణ లో ఉంది. అయితే కొంతమంది అక్రమార్కులు జామాయిల్ కర్రను నరికి తరలిస్తుండగా పట్టుకున్నారు.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమా మహేశ్వర రెడ్డి, డిఆర్ఓ కేవి ప్రసాద్, అడ్డుకున్నారు.

# సినిమా న్యూస్




## దేవర కాపీ సాంగ్.. ఆ ఒరిజినల్ కంపోజర్ ఏమన్నారంటే..




జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'దేవర' నుండి విడుదలైన రెండో సింగిల్ 'చుట్టమల్లే' సాంగ్ మ్యూజిక్ ప్రియుల మధ్య విస్తృత చర్చలకు దారితీసింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం, రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ తో రూపొందిన ఈ పాటలో జూనియర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ మధ్య కెమిస్ట్రీని ప్రేక్షకులు బాగా ఆస్వాదిస్తున్నారు. అయితే ఈ సాంగ్ విడుదలైన వెంటనే శ్రీలంకన్ సాంగ్ 'మనికే మగే హీతే' తరహాలో ఉందని కొంత సిమిలారిటీస్ కనిపిస్తున్నాయని కామెంట్స్ చేశారు. చమత్ సంగీత్ స్వరపరిచిన ఈ పాటను యోహానీ పాడింది. అందుకే, అనిరుధ్ పై కొన్ని విమర్శలు వినిపించాయి. 'అనిరుధ్ ఈ ట్యూన్ ని కాపీ చేసాడా?' అంటూ కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఈ చర్చల నేపథ్యంలో 'మనికే మగే హితే' ఒరిజినల్ కంపోజర్ చమత్ సంగీత్ కూడా స్పందించారు. అనిరుధ్ మ్యూజిక్ కి ఆయన అభిమానిగా ఉన్నట్లు చెప్పడమే కాకుండా, తన పాట నుంచి అనిరుధ్ ఇన్స్పిరేషన్ పొందడం గర్వంగా ఉందని చెప్పారు. అతను పెద్దగా నెగిటివ్ కామెంట్స్ ఏమి చేయలేదు కానీ ఈ విధంగా స్పందించడంతో సోషల్ మీడియాలో మ్యాటర్ మరింత హాట్ టాపిక్ గా మారింది. అయినా, ఈ వివాదం అడ్డంకిగా మారకపోవడంతో 'చుట్టమల్లే' పాట ఇప్పటికి మిలియన్లలో వ్యూవ్స్ సొంతం చేసుకుంది. ఈ పాటలోని రొమాంటిక్ విజువల్స్, హృదయానికి హత్తుకునే మెలోడీ ప్రేక్షకుల మద్దతు పొందుతున్నాయి. అంతకుముందు అనిరుధ్ మ్యూజిక్ కి ఉన్న క్రేజ్, ఆయన కాంపోజిషన్స్ మీద ఉన్న ట్రస్ట్ ఈ వివాదం పట్ల అభిమానుల్లో మిశ్రమ అభిప్రాయాలను సృష్టిస్తోంది.

## డాటర్ కోసం డాడ్ మళ్లీ మెగాఫోన్ పట్టాలా?




బాలీవుడ్ లో స్టార్ కిడ్స్ ఎంట్రీ నిరంతరం జరుగుతూనే ఉంటుంది. కొత్త వాళ్లతో పాటు పేరున్న సెలబ్రిటీల పిల్లలంతా కూడా మ్యాకప్ వేసుకోవడానికే ఆసక్తి చూపిస్తుంటారు. తండ్రి వారసత్వమో! మామ్ నుంచి వస్తోన్న వారసత్వాన్నో కొనసాగించడానికి కుమార్తెలు కూడా ఏమాత్రం వెనకడుగు వేయరు. చిన్న నాటి నుంచి ఇంట్లో సినిమా వాతావరణమే కాబట్టి సినిమా తప్ప మరో ప్రపంచం తెలియదనే భామలు ఎక్కువగా ఉంటారు. అలాగే ఎంట్రీ ఇచ్చింది సయి మంజ్రేకర్. బాలీవుడ్ నటుడు మహేష్ మంజ్రేకర్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దబాంగ్ 3 తో బాలీవుడ్ లో నటించిన అమ్మడు అటుపై గని సినిమాతో తెలుగులోనూ ఎంట్రీ ఇచ్చింది. మేజర్ స్కంద లాంటి సినిమాలు చేసింది. హిందీలో కంటు న్యూటీ గా మరో రెండు సినిమాలు చేసింది. ఈ మధ్యనే అరోన్ మెన్ కహోన్ ధమ్ తా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరి ఈ సినిమా ఫలితాల పరిస్థితి ఏంటి? అంటే వాటిలో ఒక్క మేజర్ తప్ప మిగిలినవేవి బాక్సాఫీస్ వద్ద రాణించలేదు. తాజాగా సినిమా అరోన్ మెన్ కహోన్ ధమ్ తో కూడా నిరాశనమే మిగిల్చింది. ఈ సినిమాపై సయి చాలా ఆశలే పెట్టుకుంది. కానీ ఫలితం ఆశించిన విధంగా రాలేదు. ప్రస్తుతం చేతిలో కొత్త అవకాశాలు కూడా లేవు. హిందీ సహా ఇతర భాషల్లోనూ ఛాన్సులు రాలేదు. దీంతో అమ్మడి కోసం డాడ్ మళ్లీ కెప్టెన్ కుర్చీ ఎక్కుతారు అనే ప్రచారం జరుగుతోంది. డాడ్ తో కలిసి పనిచేయాలని ఉందని సయి ఇప్పటికే రివీల్ చేసింది. ఈ మాట తాను నటిగా బిజీగా ఉన్నప్పుడు చెప్పింది. వచ్చే ఏడాది జరిగే అవకాశం ఉందని తెలిపింది. కానీ ఇప్పుడు అమ్మడు ఖాళీ అయిన నేపథ్యం లో ఇదే ఏడాది అందుకు ఛాన్స్ ఉంటుందేమో చూడాలి. డాడ్ మహేష్ మంజ్రేకర్ మంచి నటుడే కాదు. అంతకు మించి గొప్ప దర్శకుడు కూడా. బాలీవుడ్ లో ఇప్పటి వరకూ కొన్ని సినిమాలు డైరెక్ట్ చేసారు. 20 ఏళ్ల క్రితమే దర్శకుడిగా..నటుడిగా ప్రయాణం మొదలు పెట్టారు.

## మాళవిక గ్లామర్ బ్లాస్ట్ ఎవరైనా పోటీ ఇవ్వగలరా?



నార్త్ ఇండియన్ ముద్దుగుమ్మలు గ్లామర్ షో విషయంలో కాస్తా స్పీడ్ గా ఉంటారనే సంగతి అందరికి తెలిసిందే. అందుకే వారికి హీరోయిన్స్ గా ఆఫర్స్ ఎక్కువ వస్తుంటాయి. అందంతో పాటు నటనలో కూడా ఆకట్టుకునే బ్యూటీస్ స్టార్ హీరోయిన్స్ గా మారుతారు. సౌత్ లో స్టార్ హీరోయిన్స్ గా సక్సెస్ అయిన నార్త్ ఇండియన్ భామలని చూసుకుంటే కాజల్ అగర్వాల్, తమన్నా, రకుల్ ప్రీత్ సింగ్ లాంటి టాప్ లిస్ట్ ఎక్కువగానే ఉంది. అయితే ఈ జెనరేషన్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త హీరోయిన్స్ గ్లామర్ ప్రపంచంలోకి వస్తూ ఆడియెన్స్ ను ఎట్రాక్ట్ చేస్తున్నారు. దీంతో ఎవరు ఎక్కువ కాలం స్టార్ హీరోయిన్స్ గా కొనసాగలేకపోతున్నారు. కొంతమంది బ్యూటీస్ అందం, అభినయంతో ఆకట్టుకున్న సరైన సక్సెస్ లు సాధించలేక కెరియర్ లో వెనుకబడిపోతారు. బ్యాడ్ లక్ బ్యూటీస్ గా మిగిలిపోతారు. అలాంటివారిలో మాళవిక శర్మ కనిపిస్తుంది. నేల టిక్కెట్టు సినిమాతో హీరోయిన్ గా మాళవిక శర్మ కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత రామ్ కి జోడీగా రెడ్ మూవీలో నటించింది. ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. తమిళంలో కాఫీ విత్ కాదల్ సినిమాతో మాళవిక అక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఈ ఏడాది తెలుగులో భీమా, హరోం హర సినిమాలతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ సినిమాలు రెండు డిజాస్టర్ అయ్యాయి. భీమాలో పెర్ఫార్మెన్స్ కి స్కోప్ లేకపోయిన గ్లామర్ క్వీన్ గా ఆకట్టుకుంది. హరోంహర సినిమాలో కాస్తా నటనకి ప్రాధాన్యత ఉన్న పాత్రలోనే కనిపించింది. అయితే ఈ రెండు సినిమాలు ఆమెకి అదృష్టం తీసుకురాలేదు. గ్లామర్ షో విషయంలో మాళవిక శర్మ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుంది. కానీ బ్రేక్ ఇచ్చే సినిమా పడటం లేదు. ఈ బ్యూటీ ఓ వైపు నటిగా కెరియర్ కొనసాగిస్తూనే లాయర్ గా కూడా ప్రాక్టీస్ మొదలెట్టింది. ఇన్ స్టాగ్రామ్ లో మాళవిక శర్మ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తమ గ్లామర్ పిక్స్ ని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు జీన్ ప్యాంట్ వేసుకొని పైన షర్టు బటన్స్ తీసేసి అదిరిపోయే అందాలతో ఫోటోకి ఫోజులిచ్చింది. ఈ ఫోటోలో ఆమె అందాన్ని చూస్తూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. టాలీవుడ్ దర్శకులు మాళవిక శర్మ గ్లామర్ ని కరెక్ట్ గా సిల్వర్ స్క్రీన్ పై ప్రెజెంట్ చేయడం లేదని మరికొందరు అంటున్నారు. ఒక్క సక్సెస్ తో మాళవిక శర్మకి బ్రేక్ వస్తే ఆమెని ఇంకెవరు ఆపలేరని ఇంకొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## నయనతార సినిమా ఇక్కడ రిలీజ్ లేనట్లేనా?



లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన %-%అన్నపూర్ణి%-% పై విశ్వ హిందూ పరిషత్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో నెట్ ఫ్లిక్స్, సింప్లీ సౌత్ ఓటీటీల నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా సినిమా ఉందంటూ వివాదం తలెత్తడంతో ఓటీటీల్లో నుంచి తొలగించారు. తాజాగా ఈసినిమా ఏడు నెలలు తర్వాత మళ్లీ డిజటల్ ప్లాట్ ఫాంకి తీసుకొస్తున్నారు. ఈ శుక్రవారం నుంచి అన్నపూర్ణి మూవీని సింప్లీ సౌత్ ఓటీటీలో రీ-రిలీజ్ అవుతుంది. అయితే ఈ సినిమా ఇండియాలో కాకుండా కేవలం విదేశాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com